తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

27 ఫిబ్రవరి 2025

సంపుటి : 245

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కుంభమేళాలో హరహరమహదేవ్

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్,తరంగాలు

ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్యతిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం త -మిగతా 2 లో



# మెట్రో విస్తరణకు నిధులివ్వండి

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి

- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,తరంగాలు

హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ -మిగతా 2 లో



## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

- సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం
- అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్న కేంద్రం
- కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతందని నివేదిక

న్యూఢిల్లీ,తరంగాలు

వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే -మిగతా 2 లో



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల

- మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ -మిగతా 2 లో





## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, -మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం



- జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- ఉజ్జయినిలో సీఎం మోహన్ యాదవ్ దంపతుల పూజలు
- గోరఖ్‌పూర్‌లో యోగి ఆదిత్యానాథ్ ప్రత్యేక పూజలు

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. -మిగతా 2 లో



## ఫార్మసీ రంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

- లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ
- డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్
- బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కీషన్ రెడ్డి

హైదరాబాద్,

హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. -మిగతా 2 లో

# దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం



దేశ నిర్మాణంలో దక్షిణాది రాష్ట్రాలదే ప్రధాన పాత్ర

- జీడీపిలో 5.2 శాతం కంటే ఎక్కువ వాటా ఇక్కడి నుంచే..
- తమిళనాడు సీఎం స్టాలిన్ కు మద్దతు
- డీలిమిటేషన్ పేరుతో నియోజవర్గాల కుదింపు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, తరంగాలు

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# మెట్రో విస్తరణకు నిధులివ్వండి

(మొదటి తరువాయి)

నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్–2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# కుంభమేళాలో హరహరమహాదేవ్

(మొదటి తరువాయి)

సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఇదిలాఉండగా.. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు.

# దక్షిణాది రాష్ట్రాలకు 6తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

# ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ –25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది.

# దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

(మొదటి తరువాయి)

జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి తరువాయి)

కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు. విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్టిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు. వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాం÷–రగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్టాం÷–రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల

(మొదటి తరువాయి)

భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

# దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

(మొదటి తరువాయి)

వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# గన్నవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 26(తరంగాలు) ఖమ్మం:** ఖమ్మం జిల్లా వైరా మండలం గన్నవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.మాదిగ ప్రజల విద్య, వైద్య,ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక,అభివృద్ధి కోసం,మాదిగల సామాజిక చైతన్యం కోసం, ఉద్యమించడం కోసం తమ హక్కులు కాపాడుకోవడం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీ తీసుకొనే ప్రతి నిర్ణయానికి మాదిగ జాతి ప్రజలందరి మద్దతు వుండాలని కమిటీ నిర్ణయించింది.అదేవిధంగా ఈ కమిటీకి గన్నవరం గ్రామ ప్రజలందరి ఆశీర్వాదం వుండాలని,ఈ కమిటీ ఆధ్వర్యంలో ముందు జరిగే అనేక కార్యక్రమాలకి మీ మద్దతు,సహాయ, సహకారాలు అందించాలని కమిటీ మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కమిటీలు మాదిగ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎం జె ఏ సి)గన్నవరం,సెంట్రల్ /సలహాకమిటీ గా కొంతమందిని ఎన్నుకోవడం జరిగింది. సెంట్రల్ కమిటీ లో ఉన్నవారు కారుమంచి కృష్ణయ్య, కారుమంచి అబ్రహం, కారుమంచి దయాకర్ రావులికనపర్తి రవి, కారుమంచి రత్న శంకర్, కారుమంచి సురేష్ బాబు,కారుమంచి రమేష్ బాబు,కారుమంచి రవి-చిన్న పిచ్చయ్య,కారుమంచి మల్లయ్య,కారుమంచి జయరావు కోర్ కమిటీ కారుమంచి ప్రశాంత్,కారుమంచి విజయ్,కారుమంచి నాగరాజు, కారుమంచి వెంకటకృష్ణ,కారుమంచి సుధాకర్, కారుమంచి సురేష్-ఏసోబు,కారుమంచి డేవిడ్ రాజు(శ్రీనివాసర రావు),కారుమంచి యాకోబు, కారుమంచి చంటి,బలవంతపు కృష్ణయ్య,కారుమంచి తులసీరావు,కారుమంచి సురేష్,శాగ అశోక్, కారుమంచి లోకేశ్వరరావు,కారుమంచి రోశయ్య, కారుమంచి జైపాల్, వర్కింగ్ కమిటీలి1వ బజారు బొల్లెపోగు రవికుమార్, రావూరి రామకృష్ణ, కారుమంచి ప్రభాకర్, కనపర్తి బాలకృష్ణ, కంచెపోగు లాజర్,నావరపు సంజయ్, 2వ బజారు కారుమంచి దాసు, కారుమంచి మధు, మడుపల్లి నాగేశ్వర రావు, జెర్రిపోతుల చుక్కారావు ,గద్దల లాజరు,గుండ్ల అఖిల్, 3వ బజారు కారుమంచి గోపి, కిన్నెర యేసు, కారుమంచి కరుణాకర్ రావు,కారుమంచి రామకృష్ణ, కారుమంచి కిషోర్,4వ బజారు కారుమంచి రామకృష్ణ, కారుమంచి అశోక్-సుదర్శన్, కారుమంచి రాజు, కారుమంచి మురళీ, కిన్నెర గురవయ్య, ఆర్గనైజింగ్ టీం మెంబర్ కారుమంచి వెంకన్న టెక్నికల్ టీం మెంబర్ గుండ్ల నిఖిల్ ను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# చదువే భరోసా









-విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్
-ఘనంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం
-ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు
-ఆనందంతో మురిసిపోయిన తల్లిదండ్రులు





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 26(తరంగాలు):** చదువుతోనే అభివృద్ధి కనబడుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు చదువులపై దృష్టి సారించి ఉన్నంత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ అన్నారు. చదువు తలరాతలసోమేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిను మార్చడంతో పాటు సమాజంలో గుర్తింపును కూడా తీసుకువస్తుందని పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభు దయాల్, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ ఉపేందర్ బాబు పాల్గొని ప్రసంగించారు. చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం నైతిక విలువలు కూడా నేర్పించాలని అన్నారు. చదువును వ్యాపార దృష్టితో చూడకూడదని సత్ సమాజం నిర్మాణం కోసం భావి భారత పౌరులను తీర్చిదిద్దే సేవ దృక్పథంతో పని చేయాలని కోరారు. పకృతి సహజమైన వాతావరణంలో మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.అమ్మ ఔన్నత్యాన్ని నాన త్యాగాన్ని చాటుతూ చిన్నారులు ప్రదర్శన వైద్యం నారాయణో హరి అంటూ డాక్టర్ల సేవ సెల్ ఫోన్ ల వల్ల కుటుంబ సభ్యుల మధ్య దూరాలు ఎలా పెరుగుతున్నాయో తెలుపుతూ చేసి దృశ్య రూపం రంజాన్ మాసం విశిష్టత తెలుపుతూ చిన్నారులు చేసిన ప్రదర్శన దేశం కోసం జీవిద్దాం అంటే చిన్నారులు ప్రదర్శించిన దేశ భక్తి గీతం తల్లి తండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య ,12 వార్డు మాజీ కౌన్సిలర్ కే.విజయలక్ష్మి, కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ సమద్, ప్రధాన ఉపాధ్యాయులురాలు పర్వీన్ సుల్తానా, టిచర్లు లక్ష్మీ ప్రసన్న, శీరీషా, నీలా, సల్మా, సరస్వతీ, లతీఫా, ఖాజా నుసరత్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో శివరాత్రి పండుగ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం రోజు పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకోని స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు బీసుకుంట్ల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ రేణుక ప్రదీప్,తదితర నాయకులు పాల్గొన్నారు.'






## శ్రీ గణపేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి,



**పాలేరు ఆర్సీ 26పిబ్రవరి (తరంగాలు ).** పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలకేంద్రంలోని శ్రీ గణపేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు..
ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు...ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు , జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు, గ్రామస్తులు స్థానిక నాయకులు. తదితరులు పాల్గొన్నారు..

## గుండె జబ్బుతో బాధపడుతున్న తాటికొండ రేణుక కు ఆర్థిక సహాయం

చౌడవరపు రమేష్
విజయలక్ష్మి మెటల్&ఫాన్సీ షోరూం



**పాలేరు ఆర్సీ 26పిబ్రవరి (తరంగాలు).** హృదయ సంభందిత సమస్యతో ఇబ్బందులలో ఉన్న తాటికొండ రేణుక కు సహాయంగా ఆమెను పరామర్శించి 20000/- (ఇరవై వేల రూపాయలు) &1/2 క్వింటాల్ బియ్యం ,నిత్యావసర వస్తువులు అందచేశారు.తమ షాప్ లో ఎంతో కాలంగా పనిచేస్తూ తమ కుటుంబ సభ్యురాలుగా ఉన్న రేణుక కి వచ్చిన కష్టాన్ని చూడలేక ఆమెకి అన్ని విధాలుగా సహాయంగా ఉంటామని ఆమె కోలుకోవాలని ఆమె తిరిగి ఆరోగ్యంగా ఉండే వరకు ఆమెను అన్ని విధాలుగా ఆదుకుంటామని షాపు యజమానులు చౌడవరపు రమేష్ దంపతులు ఆమెకు మానవతా దృక్పథంతో ధైర్యం చెప్పారు.

## కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ కమిటీలో మానుకోట వాసులకు స్థానం కల్పించాలి

లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు...బోడ రమేష్ నాయక్.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)** మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలలో ఒకటైన మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీలో వచ్చే సంవత్సరం నుండి మహబూబాబాద్ జిల్లా వాసులకు స్థానం కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో డోర్నకల్ నియోజకవర్గ వాసులకు స్థానం కల్పించిన విషయం తెలిసిందే. అదే విధంగా మహబూబాబాద్ జిల్లాలో ఉన్న కురవి వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ కమిటీలో వచ్చే సంవత్సరం నుండి ఆలయ కమిటీ నియామకాలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రమైన మానుకోట వాసులకు కూడా ప్రాధాన్యం ఇచ్చి ఆలయ కమిటీలో స్థానం కల్పించాలని కోరారు.

## మహ శివరాత్రి సందర్భంగా పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

**సమస్త భక్త జన కోటికి మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**
పరమేశ్వరుని కరుణాకటాక్షాలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, మహా శివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మనసారా ప్రార్థించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మహాశివరాత్రి సందర్భంగా కురవి వీరభద్ర స్వామి దేవాలయంలో కుటుంబా సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.పరమశివుని కటాక్షం కోసం అత్యంత భక్తి శ్రద్ధలతో పరమేశ్వరుని ఆరాధిస్తున్న అశేష భక్తజనులందరికి ఆ మహా శివుని అనుగ్రహం సదా ఉండాలని ఆకాంక్షిస్తూ మహబూబాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు.మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ వారి సతీమణి డాక్టర్ సీతా మహాలక్ష్మి,యళ్ల మురళీధర్ రెడ్డి,నాయని రంజిత్ ,నునావత్ అశోక్.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన కోటిలింగాల దేవాలయం



**వరంగల్ టౌన్, ఫిబ్రవరి,26, ( తరంగాలు)**



కాశిబుగ్గ ఎన్టీఆర్ నగర్ కు సమీపమైన కోటిలింగాల దేవస్థానం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడింది . ఇట్టి దేవస్థానం ప్రత్యేకత ఈ స్వయంభు నర్మదా బాణకోటి లింగ వీరభద్ర నర్మదే శ్వర స్వామి దేవస్థానము గా కూడా ప్రత్యేకత గాంచింది . ఈ దేవస్థానం నిర్మించినది పడిశాల వరలక్ష్మి వీరభద్రయ్య లు ఈ దేవాలయ ప్రత్యేకతలు, నర్మదాకే కంకర్ సబ్ శంకర్ అనే నానుడితో నిర్మించబడినది.ఒకే అభిషేకంతో కోటిలింగాలకు అభిషేకాలు జరుగును. పంచాక్షరి రుద్ర నమూనాతో నిర్మించబడినది. అర్థ జపమాల మెట్లు 54. ప్రతిరోజు సహస్ర ఘట్టాభిషేకం. నిత్య రుద్రాహణము జరుగును. ఇట్టి దేవస్థానం ప్రస్తుతం పడిశాల వంశస్తుల నిర్వహణలో కొనసాగింపబడుతుంది.

## కాల్వపల్లీ గ్రామంలో ఆవుల ఎల్లయ్య ఆకస్మిక మరణం

**మృతుని కుటుంబానికి 5000ల ఆర్థిక సహాయం అందించిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్.**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామం మధిర కాల్వపల్లి గ్రామంలో బుధవారం రోజు ఆవుల ఎల్లయ్య ఆకాల మరణం చెందడంతో, వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు,కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరీదీప్ రెడ్డి పరామర్శించి,తక్షణ సాయం కింద 5000/- రూపాయలు కాల్వపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్సం శ్రీరాములు గౌడ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింద్నిఈ కార్యక్రమంలో సప్పిడి మధుసుధన్ రెడ్డి,జిల్లాల బుచ్చిరెడ్డి,సప్పిడి పురుషోత్తమ్ రెడ్డి, పల్సం లక్ష్మయ్య,సుదర్శన్, బాలరాజు, సుధాకర్, సత్తయ్య,యాదగిరి,భిక్షపతి,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగినశివాలయాలు





**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 26,(తరంగాలు):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో మార్మోగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని జఫర్ గడ్, కూనూర్, తిడుగు, తమ్మడపల్లి-ఐ, తిమ్మంపేట గ్రామాలలోని శివాలయాల విద్యుత్ దీపాలతో, రంగురంగుల పూలతో ముస్తాబు చేయడం జరిగింది.తెల్లవారు జామునుండే భక్తులు ఆలయాలకు క్యూ కట్టి పరమేశ్వరునికి పూజలు చేసిన అనంతరం శివలింగంనకు పంచామృతాలతో, చెరుకు, ద్రాక్ష రసంతో అభిషేకాలు చేయడం జరిగింది.సాయంకాలం ఆలయాలలో ప్రత్యేకంగా అలంకరించబడిన మండపాలలో శివ-పార్వతుల కళ్యాణ ఘట్ట మహోత్సవాన్ని వేదపండితులు నిర్వహించారు. కళ్యాణం అనంతరం శివ-పార్వతుల ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఊరేగించారు.ఈ సందర్భంగా భక్తులు శివనామ స్మరణ చేస్తూ జాగారం చేసారు. ఈ సందర్భంగా దేవాలయలను దర్శనం చేసుకున్న వారిలో జనగామ జిల్లా మహాసభ జోన్ చైర్మన్ గందే సోమన్న, జనగామ జిల్లా వాసవి సేవాదళ్ బోనగిరి శ్రవణ్ కుమార్,బజ్జూర్ కృష్ణమూర్తి, జఫర్గడ్ మండల అధ్యక్షుడు అంచురి యుగేందర్, గందే సీతారాములు, రేవూరు శ్రీనివాస్, రేవూరి రమేష్ దామోదర్,దొడ్డ రాజ్ కుమార్,బెలేదే పూర్ణచందర్,గందే మురళి,అంచురి శ్రీనివాస్, దాంశెట్టి సోమేశ్వర్,బజ్జూర్ సుధీర్, బజ్జూర్ సంతోష్, పట్టురీర్ వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 26(తరంగాలు):**
ఈనెల 27వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి ఒక రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుందని బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటుందని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు





**-శివ నామస్మరణతో మార్మోగిన క్షేత్రాలు**
**-భక్తులతో పోటెత్తిన ఆలయాలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 26(తరంగాలు):**
హరహర మహాదేవ..శంభోశంకర అంటూ సాగిన శివనామస్మరణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయ క్షేత్రాలు మార్మోగాయి. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో దేవాలయాలు కిక్కిరిసిపోయాయి. హర హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. అన్ని శివాలయాల్లో పంచాక్షరి మంత్రం మార్మోగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని దేవదేవునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని మధుర బస్తి మేదర బస్తి రామ టాకీస్ ఏరియా రామవరం కూలి లైన్ హనుమాన్ బస్తి బర్లిఫిట్ రైటర్ బస్తి గొల్లగూడెం రుద్రంపూర్ లక్ష్మీదేవిపల్లి చుంచుపల్లి తదితర ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు భక్తుల పూజలతో సందడిగా మారాయి. శివునికి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు.

# అశోక్ భౌతిక దేహానికి నివాళులర్పించిన...





-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు

**హనుమకొండ ప్రతినిధి,25ఫిబ్రవరి, తరంగాలు**
అర్వపల్లి గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల అశోక్ భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు .హసన్ పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల అశోక్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు, అశోక్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు గుర్రం లింగస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం

-అందచేసిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీఫ్ రెడ్డి

-మృతిచెందిన చేనేత కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం చేయూత అందించాలి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు గుర్రం లింగస్వామి అకాల మరణం చెందారు .బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు , కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో బి ఆర్ ఎస్ నాయకులు మృతి చెందిన చేనేత కార్మికుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మేడి లక్ష్మీ రామలక్ష్మయ్య మాట్లాడుతూ నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన గుర్రం లింగస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సోలిపురం వెంకట్ రెడ్డి , మంగ శ్రీనివాస్ , ఆంబోజు నాగయ్య , బండి మల్లయ్య , బొంగు మధు , ఎస్ కే జానీ , దండు నవీన్ , గుర్రం భగత్ , పెసరకాయల నర్సింహారెడ్డి , దండు సందీప్ , దండు శశి , సున్నోజు సతీష్ , కే హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు , బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా

**వర్ధన్నపేట ప్రతినిధి, 25ఫిబ్రవరి, తరంగాలు :**
క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా అన్నారు.రాయపర్తి మండలం గన్నారం గ్రామంలో జన్నపురెడ్డి శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు.ఫైనల్స్‌లో వర్ధన్నపేట మండలం కొత్తపల్లి టీమ్ ప్రథమ స్థానం కైవసం చేసుకోగా రెండవ స్థానం గన్నారం గ్రామం కైవసం చేసుకుంది.గెలుపొందిన క్రీడాకారులకు వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ముఖ్యఅతిథిగా హాజరై జన్నపురెడ్డి శ్రీరామ్ రెడ్డి తో కలిసి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించిన తాను ప్రోత్సహిస్తానని తెలియజేశారు.మొదటి బహుమతి కైవసం చేసుకున్న



కొత్తపల్లి టీమ్ క్యాప్టెన్ చింతల నాగరాజు తో పాటు టీం సభ్యులను అభినందించారు.

# చేనేత కార్మికుడు గుర్రం లింగస్వామి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సిపిఎం

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు గుర్రం లింగస్వామి అకాల మరణం చెందారు . సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మృతి చెందిన చేనేత కార్మికుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సిపిఎం పార్టీ తరుపున 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన గుర్రం లింగస్వామి అకాల మరణం చేనేత కార్మికులకు తీరని లోటు అని అన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి గునవేణి స్వామి యాదవ్, మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి , సహాయ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ రెడ్డి , సిపిఎం నాయకులు నాయిని రాంరెడ్డి , నాయిని కృష్ణారెడ్డి , లోడి గోపాల్ గౌడ్ , నాయిని రాజిరెడ్డి , సంఘపాక స్వామి , నాయిని యాదిరెడ్డి , కొమ్ము ఎల్లయ్య , ఎస్ కే హమీద్ , ఎస్ కే హైమద్ , కానుకుంట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు .

# శ్రీశైలంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూజలు







టన్నెల్లో చిక్కుకున్న 8 మంది క్షేమంగా తిరిగి రావాలని కోరుకున్న మంత్రి

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):**
మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి బుధవారం రోజున శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు పత్రికలకు విడుదల చేసిన సందేశంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది సురక్షితంగా తిరిగిరావాలని వేడుకున్నానని తెలిపిన కోమటిరెడ్డి



వెంకట్ రెడ్డి.లక్షలాది మంది రైతులు, ఫ్లోరైడ్ భాదితుల జీవితాలను మార్చే టన్నెల్ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రాజెక్ట్ పనులు కొనసాగాలని ఆ దేవదేవుణ్ణి వేడుకున్నానని తెలియజేసారు.

# డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

నెక్కొండ పిఎస్ఎస్ చైర్మన్ మారం రాము





**నెక్కొండ,ఫిబ్రవరి 26,( తరంగాలు):**
బీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి, రాణి రుద్రమ రెడ్డి మాతృమూర్తి గోగుల జయశ్రీ ఇటీవల స్వర్గస్తులయ్యారు.బుధవారం వారి దశదిన కార్యక్రమానికి నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, హాజరై జయశ్రీ చిత్రపటానికి నివాళులర్పించారు.వీరితో పాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ ఈదునూరి యాకయ్య,మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య,బిఆర్ఎస్ యూత్ నాయకులు కక్కేర్ల శ్రీధర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సోదరులు మృతి

**మృతుల కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం అందించిన**

**కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీఫ్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన గూడూరు చంద్రశేఖర్, గూడూరు మత్స్యగిరిలు ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు(తేదీ:24-2-2025 సోమవారం జరిగిన)రోడ్డు ప్రమాదంలో అకస్మకంగా చనిపోవడం జరిగింది. కావున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల ప్రధానకార్యర్శి మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య గౌడ్, కర్రే ఐలయ్య, కప్పే వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొత్త నరసింహారెడ్డి, తాళ్లపల్లి నర్సయ్య, గుండా కోటిలింగం, గురుకు యాదగిరి, బూడిద ఆంజనేయులు, బూడిద లింగం , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బండి నరేష్ , ఆత్మకూరు(ఎం)మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుంప పరశురాములు, గ్రామ యూత్ అధ్యక్షులు యముడాల ఆంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ తాళ్లపల్లి సాయికుమార్ మరియు యూత్ సభ్యులు వల్లందాస్ మధు, బొంగు రమేష్, గుర్రం రవి, బూడిద మహేష్, కప్పే అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## త్రిలింగేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం

**దేవాలయ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్-సంతోష ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లికేజీ తో మంటలో ఇల్లు దగ్ధం



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 26,(తరంగాలు):** మండలంలోని కోణాయిచలం గ్రామంలో ఇంట్లో వంట గ్యాస్ లికేజి తో మంటలు చెలరేగాయి. మంటలు జరిగినప్పుడు ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదని చెప్పారు. ఇంట్లో ఉన్న టీవీ, వంటసామాన్లు భూమి పట్టా పాస్ బుక్కులు , డబ్బులు పూర్తిగా కాలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురి అయ్యారు. ఇల్లు దగ్ధమై ఏడు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు జోగు బాబు, జోగు రాజు తెలిపారు. అనంతరం విషయం తెలుసుకొని గ్యాస్ సిలిండర్ పేలి మంటల్లో ఇల్లు కాలిపోయిన దానిని పరిశీలించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐ రామస్వామి,వారితో పాటు కాంగ్రెస్ యువజన నాయకులు జోగు వినయ్

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మార్నేని దంపతులు









**మడికొండ,25ఫిబ్రవరి, తరంగాలు:** మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు-మధుమతి దంపతులు దర్శించుకున్నారు.బుధవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మడికొండ స్వయంభు మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు - మధుమతి దంపతులు దర్శించుకుని స్వామి వారికి అభిషేకం నిర్వహించి,ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా ఆలయ సంప్రదాయ ప్రకారం అర్చకులు మార్నేని దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేసి, శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

## సిద్ధులగుట్ట దేవస్థాన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య









**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):** జనగామ జిల్లా బచ్చనపేట మండలం కొడువటూరు గ్రామంలోని స్వయంభూ సిద్దేశ్వర స్వామి దేవస్థానం సిద్ధులగుట్ట లో శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభోపేతంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇయ్యగా ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సిద్దుల గుట్టను దర్శించుకోవడం సంతోషకరంగా ఉందని ఈ ఆలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## రాజన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**-యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్**



**వర్ధన్నపేట ప్రతినిధి ,26ఫిబ్రవరి,తరంగాలు :** శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామివారి వేడుకున్నట్లు వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ అన్నారు.బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామం ఆకేరు వాగు ఒడ్డున వెలసిన శ్రీ రాజ రాజేశ్వర ఆలయంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ముంజ కృష్ణ,గోధుమల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కుందా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ ఆధ్వర్యంలో విద్యార్థులకు పారితోషకం, ప్రశంస పత్రాలు అందజేత





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కుందా సత్యనారాయణ కళాధాం సకల దేవతల సన్నిధి దేవాలయంలో కుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి , ఆలేరు , యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్ షిప్ మరియు ప్రశంసా పత్రాలను కుందా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ చేతుల మీదుగా ఉత్తీనులైన విద్యార్థులకు ఒక్కొక్కరి చొప్పున 10,000/-ల రూపాయలు 25 మందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ పాల్గొని మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు బుషులవుతారు అనేదానికి నీ దర్శనం నేటి విద్యార్థుల ప్రతిభ మరియు చదువుపై వారికి ఉన్న శ్రద్ధలతో పాటు క్రీడలలో రాణించాలని , ఉన్నత శిఖరాలను అధిరోహించాలని , కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంచి చదువుల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాల మరియు పాఠశాలలో చదివే విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని కుందా ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. కుందా హైమవతి , కుందా ప్రతాప్ , కుందా ప్రతీక్ , దన్యా , మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు









**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో, రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో,ఆలేరు మండలం కొలనుపాకలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో, గోలనుకొండ గ్రామంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివయ్యకు అభిషేకం చేసి అనంతరం వీరభద్ర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు,ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని శివయ్యను వేడుకున్నారు. అనంతరం రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో శివరాత్రి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివుడికి అభిషేకాలు చేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.ఆలయాలలోని పరిసరాలు మొత్తం ఓమ్ నమఃశివాయ అనే నామస్మరణలతో మారుమ్రోగాయి.

# మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఇంటి స్థలాలు పోయి చేపల చెరువు అయ్యింది

**చౌవల తండలో 305, సర్వే నెంబరు గల మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా......**







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మాదాపురం గ్రామపంచాయతీ,మాదాపురం శివారు, తూర్పు తాండ గ్రామపంచాయతీలోని చౌల తండాలోనీ, గిరిజనులు, తండవాసులు, లావుడియా నాగరాజు మాట్లాడుతూ సర్వేనెంబర్ 305 మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి కలదు. అదే తండకు చెందిన, తండవాసులకు ఇండ్ల స్థలాలకు ప్రభుత్వం ఇచ్చినది. ఇచ్చిన భూమిని మాలోతు వెంకన్న అనే తండావాసి ప్రభుత్వ భూమిని లావుని పట్టా చేసుకొని, కబ్జా చేసి జెసిబి, ట్రాక్టర్లతో మట్టిని తోడి చేపల చెరువు చేయడం జరిగింది. చెరువు చేయడం వల్ల చిన్నపిల్లలు పశువులు చెరువులో పడి ప్రమాదాలు జరుగుతాయని, తండావాసుల వాపోయారు. మాలోత్ వెంకన్న సీసీ కెమెరా పెట్టడం వల్ల బహిర్భూమికి పోయే మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మేమందరం కలిసి ప్రభుత్వ భూమి ఇండ్ల కోసం ఇచ్చిన భూమిని చేపల చెరువు చేయడం ఏమిటని మేము ప్రశ్నించడం జరిగింది. మీరు ఏమి చేస్తారో చేసుకోండి. మీరు ఎక్కడ పిర్యాదు చేసుకుంటారో చేసుకోండి అన్నారు. మాలోతు వెంకన్న నుండి ప్రభుత్వ భూమిని మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని మాకు న్యాయం చేయాలని మేము మీడియా, మరియు పత్రిక విలేకరులు ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో లావుడా నాగార్జున తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**శ్రీ రాజ రాజేశ్వర ఆలయ ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎస్ఐ రాజు కుమార్**





**వర్ధన్నపేట ప్రతినిధి ,26ఫిబ్రవరి, తరంగాలు :**
ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటి వసతిని కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమని వర్ధన్నపేట ఎస్ఐ రాజు అన్నారు.బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఇల్లంద గ్రామానికి చెందిన గొడిశాల రోహిత్ తన తాత గొడిశాల రామస్వామి జ్ఞాపకార్థం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వాటర్ ప్లాంట్ ను వర్ధన్నపేట ఎస్ఐ రాజు కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవలే ఉద్యోగం సాధించి తనకు వచ్చిన మొదటి నెల వేతనాన్ని ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యం కల్పించే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు వెచ్చించడం హర్షణీయం అన్నారు.ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రోహిత్ తండ్రి గొడిశాల మల్లేశం,మాజీ ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్,ఆలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,నకిరకంటి రవీందర్,మురారికార్ భాస్కర్,గడ్డం సమ్మయ్య,దీకొండ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



**నెక్కొండ,ఫిబ్రవరి 26( తరంగాలు):**
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నెక్కొండ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.వీరితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రావులహరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ముఖ్వ వెంకటేశ్వర్ రెడ్డి,మెట్టు నరసింహారెడ్డి,వజ్రాల శేఖర్ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన పెద్ది



**నర్సంపేట ఫిబ్రవరి 26 తరంగాలు:**
బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి తల్లి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత ఆర్ ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి సోదరీమణి గోగుల జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం జయశ్రీ దశదిన కర్మకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బి .ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జాతర నిర్వాహణపై ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఆగ్రహం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**
ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు మాట్లాడుతూ కొరవి వీరభద్రస్వామి శివరాత్రి జాతర ఏర్పాట్లపై ప్రజల సౌకర్యాలను గాలికొదిలేసి చోద్యం చూస్తున్నారంటూ తీవ్ర విమర్శలు చేశారు. భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా అప్రమత్తం కాకుంటే, రాత్రి జరిగే కళ్యాణోత్సవం మరింత రసాభాసగా మారే పరిస్థితి ఉందని ఆందోళన చెందుతారు.తాను అనేక సంవత్సరాల నుండి జాతరాకు వస్తున్నానని, భక్తుల ఇంత అసౌకర్యానికి గురవడం, విఐపిల దర్శనాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడాన్ని మాత్రం ఇప్పుడే చూస్తానన్నారు. ఈవిషయాన్ని, ప్రభుత్వం దృష్టికి, సంబందిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్తానన్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు.

## శ్రీ కురవి భద్రకాళి సామెత వీరభద్ర స్వామి దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**
మహా శివరాత్రి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి, శాసనమండలి బి.ఆర్.ఎస్. పార్టీ విప్ శ్రీమతి సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోత్ బిందు, కురవి మాజీ ఎంపీపీ పద్మావతి రవి నాయక్, కురవి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లాలయ్య, కురవి దేవస్థానం మాజీ చైర్మన్ రాజు నాయక్, ఐలి నరహరి గౌడ్ ,మన్యు ప్యాట్నీ, బోడ శ్రీను నాయక్,బాధే నగయ్య,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, నెహ్రూ నాయక్, కలేపు శ్రీను బాణోతు వీరన్న రమేష్ బద్రు, జీవన్ కుమ్మరికుంట్ల సత్యనారాయణ, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

**-ఎస్ఐ రేఖ అశోక్**

**-జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటగుళ్లలో చలివేంద్రం ఏర్పాటు**





**గణపురం ఫిబ్రవరి 26 తరంగాలు:**
శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఎస్ఐ అశోక్ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా కోటగుళ్ళు శివరాత్రి ఉత్సవాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్, బీజేవైఎం నాయకులు మంద మహేష్ కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ విజయశంకర బాల కనకదుర్గాదేవి శివ పంచాయతన క్షేత్రాన్ని సందర్శించిన ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతులు







**హైదరాబాద్ ప్రతినిధి, 25ఫిబ్రవరి, తరంగాలు:**
మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రగడవరంలో ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు బుధవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం చేరుకుని శ్రీశ్రీశ్రీ విజయశంకర బాల కనకదుర్గాదేవి శివ పంచాయతన క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా క్షేత్రం మాత ఆధ్వర్యాన వేద పండితులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతులు క్షేత్రంలో కొలువైన విజయశంకర బాల కనకదుర్గాదేవి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అభిషేకం చేసి తలంబ్రాలు సమర్పించారు.పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మీలను మాత సత్కరించి,వేద పండితులతో కలిసి ఆశీర్వచనాలు ఇచ్చి ,తీర్థ ప్రసాదాలు అందజేశారు.మహా శివరాత్రి సందర్భంగా ఈ క్షేత్రాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**-6 రూట్స్ ద్వారా 13 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సామాగ్రి**
**-వాహనాల్లో పోలింగ్ సామగ్రి తో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది**
**-అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రత**
**-ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**
**-పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి**
**-ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**-పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన**
**-ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి**





**వరంగల్ ప్రతినిధి,26 ఫిబ్రవరి,తరంగాలు :**
వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి,భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా,పీ.ఓ,ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు.బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి,వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు,పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి పంపిణీ కేంద్రానికి వచ్చిన పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి,సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.కాగా జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు,పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు.13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో పీ.ఓ,ఓపీఓలను నియమించామని కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, సెక్టోరల్ అధికారులు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలీస్ సిబ్బంది,అధికారులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**-ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది కృషి చేయలి...జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**
ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 150 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది కృషి చేయలని ఎన్నికల విధులు నిర్వహించేఅధికారులకు,సిబ్బందికి ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పోలింగ్ కేంద్రాలో 1663 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేల పోలింగ్ పక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ కేంద్రాల వద్ద విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాలోని పోలీస్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి తెలిపారు.

1. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంది.
2. ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.
3. పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు, ప్రదర్శించవద్దు.
4. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదు, పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు.
5.మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేద్రంలలోకి అనుమతి లేదు.
5. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

# కోటగుళ్ళకు పోటెత్తిన భక్తజనం







**-తెల్లవారుజామున ప్రారంభమైన అభిషేకాలు, పూజలు**
**-గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం**
**-కొనసాగిన భక్తుల రద్దీ**
**-ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓఎస్ డి కిషన్ , డి.ఎస్.పి సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, గణపురం ఎస్ఐ అశోక్**





**గణపురం ఫిబ్రవరి 26 తరంగాలు:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి పోటెత్తారు. తెల్లవారుజామున గణపతి పూజ, అఖండ దీపారాధన తోరణ బంధనం కార్యక్రమాన్ని అర్చకులు గంగాధర్, నాగరాజు, శంకర్ లు నిర్వహించారు. అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఓఎస్ డి బోనాల కిషన్ దంపతులు , డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ దంపతులు అభిషేకంలో పాల్గొన్నారు. శివరాత్రి జాగరణ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

# చలివేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ






**శేరిలింగంపల్లి ,తరంగాలు:**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లో సత్యవేద ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు అందచేశారు.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, మహా శివరాత్రి పర్వదినం న చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయం అని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని మరియు బాటసారులు,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయిఅని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని .చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని, అన్ని దానల కన్నా నీటి దానం చాల గొప్పదని పేర్కొనడం జరిగినది .వేసవి కాలంలో .ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సత్యవేద ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పి ఎ సి చైర్మన్ గాంధీ అభినదించడం జరిగినది .అందరూ స్వచ్చందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, పురెందర్ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, కాశినాథ్ యాదవ్,మరియు సత్యవేద ఫౌండేషన్ మేనేజర్ విజయకుమార్, శేరిలింగంపల్లి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎడ్వర్డ్ రౌస్ , పాస్టర్లు మాణిక్యం, కొమ్ము సాగర్, దాసు, వినయ్, జాన్,జార్జ్, రమేష్, రవి జెకరియా , భరద్వాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కేసముద్రం, ఫిబ్రవరి26, (తరంగాలు)**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ధన్నసరి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామినీ కేసముద్రం వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేసముద్రం మండల ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ అల్లం రమా-నాగేశ్వర్ రావు,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,బండారు దయాకర్,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,వేముల శ్రీనివాసరెడ్డి,పోలపాక నాగరాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ సురేష్,బందరపు వెంకన్న,కానుకుల రాంబాబు,శేఖర్ రెడ్డి,అజిత్ రెడ్డి,కొమకుల రమేష్,నర్రా అశోక్,శ్రీధర్ యాదవ్,మహేష్,పవన్,కిషోర్,తండ మహేష్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వావిలాలలో ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, వావిలాల గ్రామంలో, గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి - సురమాంబ దేవి ద్వితీయ కళ్యాణ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రోజు సాంప్రదాయ వస్త్రాదరణతో అధిక సంఖ్యలో పురుషులు జలబిందెలతో, మహిళలు, మంగళ హారతులతో బయలుదేరి ఆలయానికి చేరుకొని స్వామివారికి పసుపు, కుంకుమ అర్చనతో, కొబ్బరికాయలతో, జలాభిషేకం చేశారు. అదే రోజు సాయంత్రం డీజే సౌండ్స్ తో, డ్యాన్స్ లతో, భారీ సంఖ్యలో బోనాలతో బయలుదేరి స్వామివారికి సమర్పించారు. అనంతరం శ్రీ కంఠమహేశ్వర స్వామి - సురమాంబ దేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశగాని రవిగౌడ్ - జ్యోతి, దేశగాని రాజేష్ గౌడ్ - సుస్మిత పాల్గొన్నారు.

# మెట్టుగుట్ట శివాలయంలో శివుడికి అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు

**-రామలింగేశ్వర స్వామి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ రఘు చందర్**
**-వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**





**వరంగల్,(తరంగాలు)**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 64వ డివిజన్ పరిధిలోని మడికొండ స్వయంభు శ్రీ మెట్టుగుట్ట రామ లింగేశ్వరస్వామి వారి దేవాలయం నందు మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొనీ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.తొలుత ఆలయ చైర్మన్ డైరెక్టర్లు ఎమ్మెల్యే కు స్వామివారి శేష వస్త్రం కప్పి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పవిత్రంగా ఉపవాసం ఉండి శివుని అనుగ్రహం పొందేందుకు భక్తులు గొప్పగా నిర్వహించే పండుగ మహాశివరాత్రి అని అన్నారు. ఆ పరమశివుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ పరమశివుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ పైడిపాల రఘు చందర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు పోలీస్ బందోబస్తు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**

మహాశివరాత్రి సందర్భంగా కురవి భద్రకాళి సామెత శ్రీ విరభద్రస్వామి దర్శించుకొన్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా భక్తులు స్వామివారి దర్శనం చేసుకునే విధంగా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని వారు అన్నారు. భక్తుల సౌకర్యార్థం పోలీస్ బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ.

# కురవి విరబద్ర స్వామి దర్శించుకున్న మాజీ జాతీయ కోకో క్రీడాకారుడు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**

మహ శివరాత్రి సందర్భంగా పూజలు చేసిన మాజీ జాతీయ కోకో క్రీడాకారుడు, లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం మహబూబాబాద్ మా అసోసియేషన్ అధ్యక్షులు. సమస్త భక్త జన కోటికి మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు పరమేశ్వరుని కరుణాకటాక్షాలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, మహా శివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మనసారా ప్రార్థించి మహాశివరాత్రి సందర్భంగా కురవి వీరభద్ర స్వామి దేవాలయంలో కుటుంబా సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# శ్రీ సంఘమేశ్వర స్వామి దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**తరంగాలు/సంగెం**

మండల కేంద్రంలోని శ్రీ సంఘమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సంఘమేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ పరమ శివుని అనుగ్రహం ప్రజలందరి ఎల్లవేళల ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు, బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ డైరెక్టర్లు అయుబ్ ఖాన్,యాదగిరి



**కేసముద్రం,ఫిబ్రవరి 26, (తరంగాలు)**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల ధనసరి గ్రామం లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి రోజున స్వామివారిని దర్శనం చేసుకొని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు అయూబ్ ఖాన్ మరియు చింతకుంట్ల యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరితోపాటు ధనసరి గ్రామ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,తోట సుధాకర్, గొట్టం రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఛాయా సోమేశ్వర స్వామిని దర్శించుకున్న







**-రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్**

**నల్గొండ ఆర్సి, ఫిబ్రవరి 26,తరంగాలు:**

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, రాష్ట్ర అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంక వర్గీస్ ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లు బుధవారం నల్గొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న పానుగల్ ఛాయసోమేశ్వరాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఛాయా సోమేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరికి ఘన స్వాగతం పలికారు.పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (తరంగాలు)**

నల్లగొండ- వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్ నుండి జిల్లాలోని (16) కేంద్రాలకు సంబంధించి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పంపిణీ ప్రక్రియను పరిశీలించారు, ఎన్నికల సంఘం సూచనల మేరకు పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నామన్నారు,కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, మహబూబాబాద్ ,తొర్రూరు రెవెన్యూ డివిజన్ అధికారులు కే.కృష్ణవేణి, జి.గణేష్, ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టరల్ అధికారులు తదితరులు ఉన్నారు.



# ఆధ్యాత్మిక భావనలతో పవిత్రంగా జరుపుకునే పండుగ మహా శివరాత్రి





**-ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు**

**-ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పెద్ద పట్నం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు**

**ఐనవోలు,26ఫిబ్రవరి,తరంగాలు:**

ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ మహా శివరాత్రి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఐనవోలు మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దర్శించుకొని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుకు ఆశీర్వచనం





అందించారు.అనంతరం ఆలయ ప్రాంగణలో మహా శివరాత్రి పర్వదినం నిర్వహిస్తున్న పెద్ద పట్నం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.తదనంతరం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేసిన ఏర్పాట్లను,ఆలయ పరిసర ప్రాంతాలను స్వయంగా తిరుగుతూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మనం అందరికి అన్నదానం చేయడం ఒక గొప్ప సంప్రదాయం అని, భక్తులకు ఆహారం అందించడం,వారి కష్టాలను తీర్చడం మన బాధ్యత అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు తేవాలని ఇక్కడ వచ్చామని, శివరాత్రి రోజు ఒక పుణ్యకార్యంగా, అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని, ప్రజలు ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలి













**-మెట్టుగుట్ట శివాలయంలో శివుడికి అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు**

**-నగరంలోని శివాలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే నాగరాజు**

**-శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు**

**-వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**

**హనుమకొండ,26ఫిబ్రవరి,తరంగాలు:** పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 64వ డివిజన్ పరిధిలోని మడికొండ స్వయంభు శ్రీ మెట్టుగుట్ట రామ లింగేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు శివాలయంలో శివుడికి ప్రత్యేక అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. తొలుత ఆలయ చైర్మన్, డైరెక్టర్లు ఎమ్మెల్యే నాగరాజుకు స్వామివారి శేష వస్త్రం కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పవిత్రంగా ఉపవాసం ఉండి శివుని అనుగ్రహం పొందేందుకు భక్తులు గొప్పగా నిర్వహించే పండుగ మహాశివరాత్రి అని అన్నారు.ఆ పరమశివుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ పరమశివుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ పైడిపాల రఘు చందర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫనికల రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**వర్ధన్నపేట ప్రతినిధి, 25ఫిబ్రవరి, తరంగాలు:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ బట్టుపల్లి గ్రామంలోని ఫనికల రామలింగేశ్వర స్వామి (రామప్ప) దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు.అనంతరం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన హోమాది కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్ది దంపతులు





**నర్సంపేట ఫిబ్రవరి 26 తరంగాలు:** మహాశివరాత్రి వేడుకలు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. నియోజక వర్గంలోని శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో మార్మోగాయి. సందర్భంగా శివాలయాలు విద్యుత్ కాంతులు రంగురంగుల పూలతో ముస్తాబు చేశారు. బుధవారం ఉదయం నుండే శివాలయాలు జాగారం చేస్తున్న భక్తులతో కిటకిటలాడాయి. నర్సంపేట మండలంలోని మాదన్నపేట కట్టపై కొలువున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఆలయ నిర్మాణదాత దొడ్డ మోహన్ రావు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం లోని నీ వర్గాల ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆ దేవున్ని కోరినట్లు తెలిపారు. బుధవారం మాదన్నపేట కట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యతలు వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ బలపరచిన పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి

## బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, 25ఫిబ్రవరి, తరంగాలు :** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరచిన తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి సంబధిత ఉపాధ్యాయులను కోరారు.ఈ సందర్భంగా గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ టీచర్ల మరియు విద్యారంగా సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం పోరాడే వ్యక్తి పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని అన్నారు.ఉపాధ్యాయులకు శాపంగా మారిన జి. ఓ 317 మరియు జి.ఓ 3 లను పరిష్కరించే సత్తా ఉన్న నాయకుడు ఒక పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఐదు డిఎ ల విడుదల మరియు 2023 వ సంవత్సరం నుండి పీఆర్సీ తదితర విషయంలో ప్రభుత్వంతో పోట్లాడి ఐన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి సాధిస్తారని అన్నారు.విద్యారంగ మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం చొరవ తీసుకొని వాటిని పరిష్కారం కొరకు శాసన మండలిలో గొంతుక వినిపిచ్చే నాయకుడు కూడ ఒక పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన ఉపాధ్యాయుల కు ఇచ్చిన హామీల అమలు కొరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తారని హామీ ఇచ్చారు .టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేవిధంగా ఉపాధ్యాయుల అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తి పులి సరోత్తం రెడ్డి మాత్రమే అని అన్నారు.

పోటీలో ఉన్న మిగిలిన నాయకులు గతంలో చేసిన పనులు కూడ ఒక్కసారి ఆలోచించండి, వారు ఉపాధ్యాయ సమస్యలు పట్ల స్పందించిన తీరు అరుదు అని,కావున భారతీయ జనతా పార్టీ బలపరచిన తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి వారిని ఆశీర్వదించాలని కోరారు.

# మారుమోగిన శివ నామ స్మరణం..

**-దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు.**

**-కోరికలు నెరవేర్చే మహా శివయ్య అంటూ మొక్కుబడులు చెల్లింపు.**



**ఎటపాక:తరంగాలు :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయానే భక్తులు దేవాలయాలు ముందు బారులు తీరారు.మండల వ్యాప్తంగా వెంకట రెడ్డి పేట, నెల్లి పాక, బుట్టాయిగూడెం, గొల్లగూడెం, గన్నవరం గ్రామాలలో వేంచివున్న శివాలయ ల్లో భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో భక్తి శ్రద్ధలతో పిల్లలు పెద్దలు అందరు నూతన వస్త్రాలు ధరించి భక్తిభావం తో భక్తులు దేవాలయాలను సందర్శించి శివపార్వతులకు పాలాభిషేకం చేసి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణ తో కష్టాలు తీరిపోయి, భక్తుల కోరికలు నెరవేర్చే మహా శివుడు అని భక్తుల ప్రతీతి.అనంతరం భక్తులు వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. బట్టా యి గూడెం దేవాలయం వద్ద కొప్పుల రామచంద్ర రావు అలాగే అన్నదమ్ముల ఆద్వర్యం లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు కుసుమ రాజు సురేష్,ఆరవ కామేశ్వర రావు భక్తులకు దైవ దర్శనానికి ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా తగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి తరంగాలు:**
మహా శివరాత్రి పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, మూసాపేట్, భరత్ నగర్, ఐడిల్ చెరువు రోడ్ లోని పాప గుడి, హౌసింగ్ బోర్డ్ రోడ్ నెం. 3 & 6 పలు శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.శివలింగానికి పాలు, తేనె మరియు నీరు వంటి పవిత్రమైన నైవేద్యాలతో రుద్ర అభిషేకం చేసారు.ఈ విధంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ బుధవారం భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి , పండ్లు, పాలు మరియు నీరు మాత్రమే తీసుకొని "ఓం నమః శివాయ" వంటి మంత్రాలను పఠిస్తు .రాత్రంతా మేల్కొని జాగరణ తో భజనలలో పాల్గొంటారని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మహాదేవునికి ప్రార్థించానని తెలిపారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తూము వేణు, పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సబ్సిడీ భాస్కర్, తూము కొండల్, ఎండీ నయీమ్, మైసయ్య,వెంకటేష్ యాదవ్, అశోక్, మేకల రమేష్, శివ చౌదరి, రమణ, శ్రీహరి పటేల్, శశిపాల్ సింగ్, నరేష్ , మైసయ్య యాదవ్, సంధ్య ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి తరంగాలు:**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొండాపూర్ డివిజన్ ప్రశాంత్ నగర్ లోని శివాలయం లో నిర్వహించిన అభిషేకం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు, అందరూ ఆ పరమేశ్వరుని ఆశీస్సులు పొంది ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ రాధాకృష్ణ యాదవ్, ఆలయ కమిటీ జనరల్ సెక్రటరీ ఊట్ల దశరథ్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ రంగారావు పుట్టిన రోజు సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు:**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని అపురూప కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ రంగారావు పుట్టిన రోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజి రెడ్డి, ప్రసాద్, మహేష్, భాస్కర్ రెడ్డి, రాజేష్, అజమ్ పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ నేత పరుపాటి ప్రత్యేక పూజలు









**రాయపర్తి,26ఫిబ్రవరి,తరంగాలు:**
శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి,కొండాపురం గ్రామాలలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) లో బుధవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శివపార్వతుల కళ్యాణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతాకుల రంగారెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బందెల బాలరాజ్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ క్రాంతి,ఎద్దు రమేష్,పార్టీ ముఖ్య నాయకులు గజవెల్లి ప్రసాద్,చందు రామ్,కొమ్ము రాజు,సంధి దేవేందర్ రెడ్డి,లేతాకుల మహేందర్ రెడ్డి,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు విశేష కృషి



**-నేర నియంత్రణలో సీసీటీవీ లదే కీలక పాత్ర**

**-జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి: బాలానగర్ సీఐ నరసింహ రాజు**



**కూకట్ పల్లి ,తరంగాలు:**
సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ప్రజల భద్రత, సంక్షేమానికి నిరంతరం పోలీసు సిబ్బంది పనిచేస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపారు. సీఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన ప్రజాశ్రేయస్సుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కమ్యూనిటీ పోలీసింగ్, స్థానిక సంక్షేమ సంఘ సభ్యులతో సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికై కృషి చేస్తున్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానికులకు వివరిస్తూ వాటిని ప్రతి ఒక్క కాలనీలో ఏర్పాటు చేసుకోవాలని, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నచో అవి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ జోన్ లో గడిచిన ఆరు మాసాలలో అత్యంత ఎక్కువ సంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసిన ఘనత సిఐ నరసింహా రాజుకు దక్కింది.ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు, వ్యాపార సంస్థలు, వివిధ సంఘాల వారు ముందుకు వచ్చేలా సీఐ రాజు చేపట్టిన అవగాహన కార్యక్రమాలను తెలుసుకొని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్, కూడా ఆయనను అభినందించారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం భద్రతను పెంచడమేనని, సీసీ కెమెరాల మూలంగా సమాజంలో మంచి క్రమశిక్షణతో కూడిన జీవితం అలవర్చుకుంటున్నారని. కొన్ని నెలల నుంచి పోలీస్ శాఖలో సాంకేతికత ఆధారంగా కేసులను దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకొరకు కావలసిన సాంకేతిక సహకారం అందిస్తామని సీఐ నరసింహారాజు సూచించడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ముందుకు వచ్చారు. అంతేకాక ప్రతిరోజు సెక్టార్ వారీగా కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ స్థానిక ప్రజల మన్నలను పొందుతున్నారు.

# మహాశివరాత్రి జాతర సందర్భంగా లారీ డ్రైవర్ల యూనియన్ మంచినీటి ప్యాకెట్లు పంపిణీ

**మేళ్లచెరువు ,తరంగాలు:**
డ్రైవర్ అన్న మేలుకో మార్పు మొదలైంది అనే నినాదంతో డ్రైవర్లు అంతా సేవ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.ఇందుకు నిదర్శనం మేళ్లచెరువు జాతరలో జయహో రథ సారధి లారీ డ్రైవర్ల యూనియన్ వారి సామాజిక సేవ కార్యక్రమం మేళ్లచెరువు జయహో రథ సారధి లారీ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో మేళ్లచెరువు మహా శివరాత్రి జాతరకి విచ్చేసిన భక్తులకు మంచి నీటి ప్యాకెట్లు సరఫరా సూర్యాపేట జిల్లా, హుజునగర్ నియోజకవర్గం, మేళ్లచెరువు మండలంలో శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి మహా శివరాత్రి జాతర రాష్ట్రంలోని పెద్ద ఎత్తున జరుగును. జాతర మొదటి రోజులో భాగంగా జాతరకు భక్తులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నుండి అధికంగా తరలివచ్చారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు లారీ డ్రైవర్ల యూనియన్ జయహో రథ సారధి వ్యవస్థపాక అధ్యక్షులు యెలేటి వాసు,



తెలంగాణ రాష్ట్ర లారీ డ్రైవర్ల యూనియన్ జయహో రథసారధి ఇంచార్జ్ పులి ఉపేందర్ ఆదేశాలు మేరకు మేళ్లచెరువు మండల ఇంచార్జ్ వెళ్ళుట్ల శేషు ఆధ్వర్యంలో మంచి నీటి ప్యాకెట్లు సరఫరా చెయ్యడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతరలో డ్యూటీ చేస్తున్నటువంటి హాలియా సీ ఐ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం ఇంచార్జ్ తుపాకుల సాయి, చింతలపాలెం మండల గ్రూప్ అడ్మిన్ ఉప్పతల మధు, గరిడపల్లి మండల ఇంచార్జ్ యడవల్లి నరసయ్య, హాలియా ఇంచార్జ్ ముప్పోగు కృష్ణ చారి వెల్లటూరు గ్రామస్థులు గుంటి రవి,కొమ్ము శ్రీకాంత్, కారింగుల నరసింహారావు,దాసు సైదులు, దాసు గోపి,గుంటి కృష్ణ, శేషం గోపి, తడిరుర్లు పాల్గొన్నారు.